

సిద్ధేంద్రుడు

# కూచిపూడి నృత్యమా చిరంజీవోభవః, సంగీత, సాహిత్య, నృత్య సమాలంకృతే!!

తరతరాల చరిత్ర కలిగిన తల్లి భాష, తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా లభించకముందు పట్టుమని పది బ్రాహ్మణ కుటుంబాలు కల కూచిపూడిలో మగవారితోనే కూచిపూడి నృత్యం చేయించిన సిద్ధుడే సిద్ధేంద్ర యోగి.

భాష, భావం, సంగీతం, నృత్యం ఒకదానితో ఒకటి పెనవేసుకుపోయి రూపొందిన పదాలను గళమెత్తి, ఎంతో హృద్యంగా నట్టువాంగము చేస్తూ పదానుసారంగా నర్తిస్తూంటే, పార్వతీ శివులే నాట్యం చేస్తూన్న స్ఫూర్తి కలుగుతూంటుంది.

**"మునిలోకంబు ప్రశంససేయ, జగముల్ మోదంబువొందంగ, దు**
**ర్జనతా నిగ్రహతత్పరాత్ముడగుచున్, సద్వృత్తి సంరక్షణం**
**బున రాజిల్లుచునేలు రామనృపుడీ భూచక్రముందత్కులం**
**బునరాజన్యులనేకులిద్ధరణి బెంపుంబొంది పాలించిరిటన్"**

అలాటి సద్గుణ సంపన్నుడైన శ్రీరామచంద్రుడి నడయాడిన తెలుగు భూమిరా మనది. వెలుగుతల్లి కూచిపూడి కళామతల్లి.

**కమలాక్షునర్చించు కరములు, కరములు**
**శ్రీనాథువర్ణించు జిహ్వ జిహ్వ**
**సురరక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు**
**శేషశాయికి మ్రొక్కుశిరము, శిరము**
**విష్ణునాకర్ణించు వీనులు, వీనులు**
**మధువైరి తవిలిన మనము, మనము**
**భగవంతు వలగొను పదములు, పదములు**
**పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి**
**దేవదేవుని చింతించు దినము దినము**
**చక్రహస్తుని బ్రకటించు చదువు చదువు**
**కుంభినీధవుజెప్పెడి గురుడు గురుడు**
**తండ్రి హరి జేరుమనియెడి తండ్రి తండ్రి**

పోతన వంటి పరమ భాగవోత్తములు తెలుగు భువిని పుట్టారు. శ్రీరామ సాక్షాత్కరం పొందారు.

**"ఒరులేయని యొనరించిన**
**నరవర యప్రియము తన మనంబున కగుదా**
**నొరులకు ననిసేయకునికి**
**పరాయణము పరమధర్మ పథములకెల్లన్"** నీతి నియమ విషయాన్ని మహాభారతంలో కవిత్రయం కమ్మగా చెప్పారు.

ఇలా చెప్పుకొంటూ పోతూ తెలుగువారు సకల భారతీయ సంస్కృతిని, సకల భారతీయ షోడశ కళలనూ, సిద్ధులూ, మునులూ ఏలా ఓపోసన బట్టి చెప్పారోయను సత్యం చెప్పడానికి సిద్ధేంద్ర యోగి ఒక్కడు చాలురా!

**కూచిపూడి... అసలది నాట్యమేనా అని నలుగురూ నవ్విపోసిన కూచిపూడి...**
**పదహారు కుటుంబాల అడ్డాలలో బిడ్డలా బతికిన కూచిపూడి...**
**ఆడవారు ఆడకూడదన్న 'మగ' కూచిపూడి...**
**ఇప్పుడు ప్రపంచాన్నే కూచిపూడిమయం చేసింది.**
**సిద్ధేంద్రయోగికి శుభమంగళం**
**పాతను పదిలంగా దాచుకుంటున్న నిత్యాధునిక**
**కూచిపూడికి జయమంగళం, నిత్య శుభమంగళం!**

ఎక్కడి కూచిపూడి! ఎప్పటి కూచిపూడి! ఇప్పటి ఆ తరం అర్థం చేసుకోవడం, సంతోషించడం విచిత్రంగా లేదూ! అంటే కాదనీ, కాబోదనీ చెప్పాలి.

ఓసారి కూచిపూడివారు వీరనరసింహుని సమక్షంలో భామాకలాపం ప్రదర్శించడానికి విజయనగరం బయలుదేరారు. ఆ రాత్రికి సిఖినీఈవటంలో బస. సంబెట గురువరాజు స్థానిక పాలకుడు. పాలకుడంటే పాలకుడు కాదు. పరమ కిరాతకుడు. ఆడవారి స్తనాలను చిరుతలకు పట్టించేంత క్రూరుడు. జనం బాధలన్నీ కళ్లారా చూశారా భాగవతులు. తెలయరాక మళ్లీ ప్రయాణం. రాయల దర్శనం అయ్యాక ఆట మొదలైంది. మధ్యలో చిన్న విరామం. ఆ విరామంలో కేళిక రూపంలో గురువరాజు అరాచక ఘట్టాన్ని ప్రదర్శించారు. అది చూసి ప్రభువుల రక్తం సలసలా కాగింది. సామంతుడి దుర్మార్గాలు అర్థమయ్యాయి. గురువరాజు తల కోటగుమ్మానికి అలాగే వేలాడించారు!

ఇదంతా 1505-09 మధ్య జరిగింది. ఐదు వందల ఏళ్ల కథన్నమాట. ఆవూరి సిద్ధప్ప అనాథ. గాలికి పెరిగాడు.





## సిద్ధేంద్ర యోగివర్యులు
## జ్ఞానభాస్కరుడు నారాయణ తీర్థులు
## శ్రీకష్ణ లీలాతరంగిణి కృతికర్త

విద్యాభ్యాసం ముగిసిన తర్వాత భార్యను చూడాలన్న తలంపుతో గింజుపల్లె దగ్గరగా వచ్చిన గోవిందశాస్త్రి, మధ్యలో కృష్ణానది దాటాలి. అతడా ప్రాంతానికి చేరుకునేసరికి కుంభవృష్టిగా వర్షం కురుస్తూంది, నది పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తోంది. గోవిందశాస్త్రికి ఎంత ఎదురు చూసినా వాన, వరదా, ప్రవాహం తగ్గుముఖం పట్టేటట్టు లేదు.

చివరికా మహాప్రవాహాన్ని ఈదడానికే నిశ్చయించుకున్నాడు. నదిలోకి దిగాడన్న మాటే గాని ఆ మహాప్రవాహంలో ఈదుకెళ్ళడం శాస్త్రికి సాధ్యం కాలేదు. శక్తి చాలక ప్రవాహంలో కొట్టుకుపోసాగాడు. ఇక లాభం లేదనుకుని వెంటనే ప్రోషోచ్చారణ చేసి మానసికంగా ఆతుర సన్యాసి అయ్యాడు. సునాయాసంగా నది అవతలి ఒడ్డుకు చేరాడు. జరిగిన విషయం భార్యకు తెలిపి అప్పుడు శాస్త్రప్రకారం సన్యాసం స్వీకరించాడు. ఆవిధంగా యౌవనంలోనే సన్యాసి అయిన గోవిందశాస్త్రి గారే నేటి నారాయణతీర్థులు. కూచిపూడి నాట్యానికి మూలపురుషుడైన సిద్ధేంద్రుని గురువు నారాయణతీర్థులు.

'ఏకవాక్యమున నిర్గుణములు బోధించు ధీశక్తి' శంకరుని తర్వాత నారాయణతీర్థులకే ఉందని కాశీపండితులు నారాయణతీర్థులని ప్రశంసించారు. ఆంధ్ర మహేశ్వర తీర్థులు, కాశ్మీర సదానంద కవి, గీత బ్రహ్మానంద మొదలగు ఉద్దండ పండితులకే ఈ తీర్థులు గురువుగా ఉండేవారు. కొన్నేళ్ళ తర్వాత నారాయణ తీర్థులు కాశీ నుండి తీర్థయాత్రలకు బయలుదేరాడు. తను దర్శించిన తీర్థాల మహాత్మ్యాలను తెలుపుతూ అనేక గ్రంథాలు రాశాడు.

వాటిలో రామనామ సదృశము 'గంగ'గా, కృష్ణ నామ సదృశము 'యమున'గా, అంతర్వాహినియైన 'సరస్వతి' గోవింద నామంగా స్ఫురింపజేస్తూ, 'రామకృష్ణ గోవిందేతి – నామ సంప్రయోణీ' అనే శ్రీకృష్ణ లీలా తరంగిణి గ్రంథం పేరుతో రాసిన యక్షగాన గ్రంథం ఎంతో ప్రసిద్ధమైనది.

అలా తీర్థయాత్రలు చేస్తూనే ఆయన తిరునందుర్తి నది వద్దకు చేరుకున్నాడు. నది సమీపంలో ఉన్న మామిడిచెట్టు క్రింద తపస్సు చేసి ముక్తికి మూలమైన జ్ఞానాన్ని ఆర్జించాడు. తన శిష్యులైన వారందరికీ జ్ఞానభిక్ష పెట్టి – జ్ఞాన భాస్కరుడిగా నారాయణ తీర్థులు పేరుపొందాడు. సిద్ధేంద్రయోగికి కీర్తనలన్నీ కూర్చిపెట్టినది నారాయణతీర్థులే! 1745వ సంవత్సరంలో ఆ రసాల వృక్షం క్రిందనే ఈయన సిద్ధి పొందాడు. శిష్యులు నారాయణ తీర్థులకు చక్కని సమాధిని కట్టించి నిత్యం పూజా కార్యక్రమాలు జరిగే ఏర్పాటుచేశారు.

ఎవరో దయతలచి ఉపనయనం చేశారు. ఇంకెవరో పెద్ద మనసు చేసుకుని పిల్లనిచ్చి పెళ్లి చేశారు. సిద్ధుడికి ఆ సంగతులేవీ గుర్తులేని దిమ్మరి. మొవ్వ, శ్రీకాకుళం (ఇప్పటి కృష్ణా జిల్లా) చుట్టుపక్కల పల్లెలన్నీ చుట్టొచ్చేవాడు. దయగల తల్లులు అన్నంపెడితే ఓ ముద్ద, లేదంటే పస్తే! సంగీతమంటే మాత్రం ప్రాణం. ఎక్కడ పాట వినిపించినా ఒడలు మరచి ఆడేవాడు. ఓసారి గుడి మెట్లమీద నిద్రపోతుంటే... గుండెల మీద చిన్నికృష్ణయ్య ఆడుతున్నట్టు కలొచ్చింది. ఉలిక్కిపడి లేచాడు. కల కాదు నిజమేనంటూ పూజారి పరుగెత్తుకొచ్చారు. ఆ విషయం తన గురువు నరహరితీర్థులకు చెప్పి, సిద్ధయ్యను ఉడిపి క్షేత్రానికి పంపాడు. అక్కడ సిద్ధుడు వేదాల్ని, నాట్యశాస్త్రాన్ని ఔపోశన పట్టాడు. కొంత కాలానికి అతని మనసు భార్య మీదికి మళ్లింది. గురువు అనుమతితో తిరిగొచ్చాడు. అసలే వానలకాలం. కృష్ణమ్మ జోరుగా పారుతోంది. ఆ ఒడ్డుకు చేరితేకానీ అత్తారిల్లు రాదు. వేళకాని వేళని తెలిసినా, ఆలిని చూడాలన్న ఆత్రుత ఉండనివ్వలేదు. అంగవస్త్రం



